అటవీ భూములు పరిశీలన



మహమ్మదాబాద్: ప్రభుత్వ అటవీ భూములను చుట్టు పక్కనే ఉన్న రైతులు అటవీ చెట్లను నరికి ఆక్రమించారని ఆరోపణలు వెల్లవెట్టడంతో సోమవారం మహమ్మదాబాద్ ఫారెస్ట్ అధికారులు గాదిర్యాల్ అటవీ భూములను పరిశీలించారు. అటవీ భూముల పై విచారణ చేశారు.అనంతరం రైతులతో మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ అటవీ భూముల్లో చెట్లను నరికితే కఠిన చర్యలు ఉంటాయని ఫారెస్ట్ అధికారి ముగ్దమ్ హుషన్ అన్నారు. అటవీ ప్రాంతంలో నరికిన వారికి జర్మనలు విధిస్తామన్నారు. ప్రభుత్వం తమకు పట్టలిచ్చిందని అందుకోసంమే భూమిని చదును చేస్తున్నామని రైతులు అధికారులతో తెలిపారు. అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఫారెస్ట్ లో చెట్లను నరికి వేశారని రైతులు మూడు సంవత్సరాల నుండి వ్యవసాయం చేసుకోవడానికి సిద్ధం చేసుకోవడం అటవీ శాఖ అధికారులు తెలిసినా కూడా పట్టించుకోకుండా వదిలి వేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అటవీ భూముల్లో చెట్లు కొట్టి వేయడం గుర్తించలేదని ఫారెస్ట్ అధికారులు ముగ్ధమ్ హుషణ్ తెలిపారు. ఈ కార్యం కార్యక్రమంలో దీప్తి రేంజర్ తాజోద్దీన్, బీట్ ఆఫీస్ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండలంలోని నాన్ చేరువు తండా గ్రామ పంచాయతీ లోని పెంప్లి తాండకి చెందిన కేతవత్ శ్రీను మృతి చెందారు. ఈ విషయాన్ని యువసేన సభ్యులు బిఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారికి తెలిపిన వెంటనే వారి మృతికి సంతాపం ప్రకటించి, అంత్యక్రియలకు ఆర్థిక సాయంగా 5000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోరి రవి నాయక్, ఉప సర్పంచ్, మహేందర్ నాయక్, గణేష్ నాయక్, జటావాత్ శంకర్ నాయక్, బాసు నాయక్, రాజు, రాందాస్ బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాల ముద్దుబిడ్డ అంతయ్య

- నాడు కమ్యూనిస్టులు పేదలకు భూములు పంచితే నేడు గుంజుకుంటున్న పాలకులు
- మాజీ రాజ్యసభ సభ్యులు చెరుపల్లి సీతారాములు
- ఘనంగా అమరుడు అంతయ్య 31వ వర్ధంతి
- అచ్చంపేట మండలం సింగారంలో అంతయ్య స్థూపం ఆవిష్కరణ
- హాజరైనా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ- మహబూబ్‌నగర్‌ప్రాంతీయ ప్రతినిధి / అచ్చంపేట రూరల్

ఈ ప్రాంతంలో అనేక ఉద్యమాలు చేసి ప్రజల మన్ననలు పొందిన అమరుడు అంతయ్య బాటలో మనం పయనిద్దాని,ఉద్యమాల ముద్దుబిడ్డ అంతయ్య అని , కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే పేదలకు సాగు భూములు దక్కాయి. నాడు నిర్బంధాలను సైతం లెక్క చేయకుండా ఉద్యమాలు చేసి సాగు భూములు పేదలకు పంచితే... నేటి పాలకులు బలవంతంగా స్వాధీనం చేసు కుంటున్నారని మాజీ రాజ్యసభ సభ్యులు చెరుపల్లి సీతా రాములు అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని సింగారం గ్రామంలో అమరుడు అంతయ్య 31 వ వర్ధంతి సందర్భంగా పునర్ని ర్మానం చేసిన స్థూపాన్నీ ఆవిష్కరించారు. అనంతరం బహిరంగ సభ ఏర్పటు చేశారు. ముందుగా అమరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో భూస్వాములు ఓవైపు నక్సల్స్ మరోవైపు పేదల పై దాడులు చేయడం కమ్యూనిస్టులను పోట్టణ పెట్టుకోవడం వంటివి నిత్య కృత్యంగా జరిగేవన్నారు. ఒకసారి నా జీవుపై సైతం దాడి చేసే









ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాలలో వందల ఎకరాలు కబ్జా చేసుకుని ఉన్న భూస్వాములు నక్సలైట్లు కలిసి ఉద్యమకారులపై దాడులు చేశారన్నారు. నైజాం కాలంలో భూమికోసం భుక్తి కోసం సాగిన పోరాటంలో ఒరిగిన వారి కంటే కాంగ్రెస్ కాలంలో చనిపోయిన వారి సంఖ్యనే అధికమన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా పేదలకు భూములు పంచితే కాంగ్రెస్ కాలంలో పేదల భూములు తిరిగి స్వాధీనం చేసుకున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఒకే నాయకులు జండాలు మార్చుకుంటు న్నారని ఆయన అన్నారు. జెండాలు మార్చుతూ ఆర్థికంగా ఎదుగుతున్నారు తప్ప పేదల బతుకులు మాత్రం మారడం లేదన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే పాలకవర్గాలు నేడు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా కమ్యూ నిస్టులకు పోరాటాలు చెప్పడం లేదన్నారు. మతం పేరుతో దేశాన్ని చీల్చుకు రాజకీయ పాపం పబ్బం గడుపుతున్న నాయకులు పేదలను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. అమరుడు అంతయ్య ఆశయ సాధన కోసం ఐక్య ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

అనంతరం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ మాట్లాడుతూ. గేదలు అడుక్కునే వారు కాదని హక్కుల కోసం పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పిలుపునిచ్చారు. దేశాన్ని ఏలుతున్న బిజెపి మతాల మధ్య చిచ్చు పెట్టి రాజ్యాధికారం కోసం పాకులాడుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తొమ్మిది సంవత్సరాల కాలంలో ఆదానీల అంబానీలకు లక్షల కోట్లు ఇచ్చిన పాలకులు పేదలపై కనికరం చూపడం లేదన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కిల్ల గోపాల్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సీపీఐ(ఎం) నాయకులను చంపి నక్సలైట్లు ఏమి సాధించారని ప్రశ్నించారు. ఎక్కడైనా ఎన్కౌంటర్ జరిగితే గగ్గోలు పెట్టే పౌర హక్కుల సంఘం నాయకులు సీపీఐ(ఎం) నాయకులను చంపితే ఎందుకు మౌనం పాటిస్తారని అన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో పౌర హక్కుల కోసం పోరాడింది సీపీఐ(ఎం) తప్ప ఇతర ఏ పార్టీలు పేదల కోసం మాట్లాడలేదన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు మాట్లాడుతూ. అమరుడు అంతయ్య స్ఫూర్తితో ఈ ప్రాంతంలో ఎర్రజెండాను ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు. దుర్మార్గమైన విధానాలకు వ్యతిరేకంగా నిలబడినందుకే సీపీఐ(ఎం) నాయకులు పై దాడులు చేశారని ఆయన మండిపడ్డారు. కమ్యూనిజం ని మట్టు పెట్టడానికే నక్సలైట్లతో భూస్వాములు కుమ్మక్కయ్యారని ఆయన అన్నారు. పట్ట పగలు కాకుండా దొంగల్లాగా రాత్రిపూట కాల్చి చంపడం పిరికిపందల చర్య అన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్ జిల్లా కార్యదర్శిలు ఎండి జబ్బార్, వర్ధమ్ పర్వతాలు, ఏ వెంకటస్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు దేశ నాయక్ ,కందికొండ గీత, భాస్కర్ రెడ్డి, నాగిరెడ్డి గిరిజన సంఘం నాయకులు ధర్మానాయక్ ,శంకర్ నాయక్ ,నిర్మల బక్కయ్య, మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ ఉన్నారు.



మిల్లులను తనిఖీ చేసి వెంటనే నివేదిక ఇవ్వాలి

- వెనుకబడిన కులాల ఆర్థిక సహాయానికై వచ్చిన దరఖాస్తుల పరిశీలనను పూర్తి చేయాలి
- మండల స్థాయి అధికారులు కేజీబీవీలను తనిఖీ చేసి రిపోర్టు సమర్పించాలి
- జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ ఆదేశం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను సరైన విధంగా పరిశీ లించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ అన్నారు. ప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు .మండల స్థాయిలో పరిష్కారం అయ్యే ఫిర్యాదులు అక్కడే పరిష్కరించాలని, మండల స్థాయిలో పరిష్కారం కానీ వాటిని జిల్లా స్థాయికి పంపించాలని చెప్పారు. అన్ని ఫిర్యాదులను పూర్తి క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇదివరకే ఆదేశించినట్లు తాసిల్దార్లు వారి పరిధిలోని రైస్ మిల్లులను తనిఖీ చేసి వెంటనే నివేదిక ఇవ్వాలని, ఈ విషయంలో జాప్యం చేయవద్దని ,అలాగే జిల్లా పౌరసరఫరాల మేనేజర్ ,పౌర సరఫరా అధికారులు సైతం కొన్ని మిల్లులను తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని చెప్పారు .వెనుకబడిన కులాల ఆర్థిక సహాయం కై వచ్చిన అన్ని దరఖాస్తులను వెంటనే విచారణ చేసి ఆన్లైన్ నమోదు పూర్తి చేయాలని అన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 15,787 దరఖాస్తులు రాగా ఇంకా 5000 దరఖాస్తులను ఆన్లైన్ చేయాల్సిందని, ఎంపీడీవోలతో పాటు, మున్సిపల్ కమిషనర్లు ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. సాధ్యమైనంతవరకు సోమవారమే వచ్చిన దరఖాస్తులన్నీ పూర్తిగా తనిఖీ చేసి అర్హత ఉన్న వాటిని ఆన్లైన్ చేయాలని ఆదేశించారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇదివరకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక ప్రకారం అంచనాలను పంపించాలని చెప్పారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ పథకం కింద సోక్ పిట్ల నిర్మాణానికి స్థలాలను గుర్తించి వెంటనే ప్రతిపాదనలు పంపించాలని, ముఖ్యంగా ప్రతి గ్రామపంచాయతీకి 5 చొప్పున పంపించాలని ఆదేశించారు.రెవెన్యూ ,స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ, ఆర్డీవో అనిల్ కుమార్, డీఆర్డిఓ యాదయ్య,డీపీఓవెంకటేశ్వర్లు, ఇతర జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్క రించాలని గత 15 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించు కోవడంలేదని స్కూల్ స్వీపర్ల సంఘం నాగర్ కర్నూల్ జిల్లా కార్య దర్శి యాదగిరి గౌడ్ అన్నారు. సోమవారం ధర్నా చౌక్ లో రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ స్వీపర్లకి కనీస వేతనం 27 వేల రూపాయలు ఇవ్వాలని, రిటైర్డ్ బెనిఫిట్స్ 15 లక్షలు ఇవ్వాలని, మరణించిన వారి స్థానంలో వారి వారసులకు నియామక పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రం ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడం స్కూల్ లపై ఉన్నత విద్యపై సవిత తల్లి ప్రేమ చూపుతున్నారని ఆయన ఆలోచించారు. కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చట్టాలు చేసిన జీవోలు విడుదల చేసిన వాటిని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని వారు విమర్శించారు ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం స్కూలు స్వీపర్లకి కనీస వేతనం వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రగతి భవన్ ముట్టడిని చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి చంద్రుడు వనపర్తి జిల్లా అధ్యక్షులు బాల గౌడ్ నాయకులు బాలరాజు ,మహేష్, అంజన్న, జయమ్మ, జలీల్ పాషా, ముత్యాలు, వెంకటయ్య, రత్నమాల, వెంకటయ్య శోభారాణి పాల్గొన్నారు.

12న చలో హైదరాబాద్

నవతెలంగాణ - మహబూబ్ నగర్

పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 12వ తేదీన హైదరాబాద్లోని ఇందిరాపార్కు దగ్గర జరుగు మహాధర్నను జయప్రదం చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాందాస్ కిష్టయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించడంలో విఫలం అయిందని వారు ఆరోపించారు. ఈనెల లో ముగిస్తున్న పిఆర్సి కమిటీ వేయకపోవడం దారుణమని వారు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని వారు కోరారు. హైదరాబాదులో జరిగే ధర్నాకు ఆల్ ఇండియా పెన్షనర్స్ అసోసియేషన్ న్యూఢిల్లీ ప్రధాన కార్యదర్శి సుధాకర్ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ ధర్నాలు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ప్రొఫెసర్ నాగేశ్వర్ ప్రొఫెసర్ అరగోపాల్ ప్రొఫెసర్ కోదండరాం జేఏసీ చైర్మన్ లక్ష్మయ్య చావా రవి పాల్గొంటారని తెలిపారు. జిల్లాలోని పెన్షనర్స్ అందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.

అధికారుల వేధింపులు ఆపకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం

నవతెలంగాణ - మహబూబ్ నగర్



జిల్లాలో అంగన్వాడీ టీచర్స్ అండ్ వెల్ పర్స్ పై అధికారుల వేధింపులు ఆపక పోతే ఆందోళన చేస్తామని సంఘం గౌరవ అధ్యక్షులు నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. సోమవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియూ ఆధ్వర్యంలో మున్సిపల్ టౌన్ హాల్ నుంచి భారీ ప్రదర్శనగా నూతన కలెక్టరేట్ వరకు వెళ్లి కలెక్టరేట్ ముందు రెండు గేట్లను ముట్టడించి అధికారుల రాకపోకలను అడ్డుకున్నారు. ఒక దిశలో టీచర్లు ఆయాలు గేట్లను తోసుకొని కలెక్టర్ ఆఫీస్ లోకి వెళ్లారు . కలెక్టర్ రాక కోసం రెండు గంటలు వేచి చూశారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ,కనీస వేతనం 26,000వేలు, అంగన్వాడీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని ,గ్రాడ్యుటీ ,పెన్షన్ పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని ,కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలకు స్వస్తి పలికి ,ప్రభుత్వం ఆధీనంలోనే ఐసిడిఎస్ ను కొనసాగించాలని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించాలని ఆలోచన విరమించుకోవాలని ,తక్షణము అధికారులు వేధింపులు ఆపక పోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు . యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పుష్పలత ,ప్రభావతి ,సరోజ సత్యమ్మ లు మాట్లాడుతూ బి ఎల్ ఓ డ్యూటీల పేరుతో అధికారుల వేధింపులు తట్టుకోలేక అంగన్వాడి సిబ్బంది ఆత్మహత్యలకు పాల్పడే విధానాలు అధికారులు చేస్తున్నారని. వేధింపులు భరించలేక ఎంతో మంది మానసిక రోగాల బారిన పడుతున్నారని. బిఎల్ఓ డ్యూటీలు ఎత్తివేయాలని, వేధింపులు ఆపాలని పని ఒత్తిడి తగ్గించాలని ,ఎన్ ,హెచ్, టి ,ఎస్,పోషన్ ట్రాకర్ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. జీవో 14, 18 ,51 లను తక్షణమే ఉపసం హరించాలన్నారు.అనంతరం జేసి సీతారామారావు, సిడిపిఓ రాజేశ్వరికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు రాజ్‌కుమార్, లక్ష్మి, సత్యమ్మ ,గౌసియా ,కవిత జమున ,సుగుణ ,గంగాభవాని, నిలవతి, మహిమద ,సునీత అనురాధ, రాచాల సత్యమ్మ, పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ - రాజాపూర్



రాజాపూర్ మండలంలోని తిర్మలపూర్ గ్రామానికి చెందిన పేదిరి రమేష్(27) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని యువసేన సభ్యులు బిఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారికి తెలిపిన వెంటనే వారి మృతికి సంతాపం ప్రకటించి, అంత్యక్రియలకు ఆర్థిక సాయంగా 5000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, అభిమన్యు యువసేన నాయకులు యెన్నం కుమార్, రైతు సంగం మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, చుక్క మల్లేష్, గుర్రంకడి యాదగిరి, వెంకట్రాములు, నర్సిములు, శరత్ గౌడ్, మహేష్, నారాయణ, నర్సిములు, యాదయ్య, లింగయ్య బీఆర్ఎస్ పార్టీ నాయకులు యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలను పరిష్కారించాలి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లాలో ప్రజల సమస్యలు పరిష్కరించడానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పని చేస్తూ, బాధితులకు అండగా ఉంటు ఫిర్యాదుల పై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా వివిధ సమస్యల పై వచ్చిన 6 ప్రజా ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజావాణి లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ, పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడం, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని తెలియజేస్తూ చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

ముదిరాజ్ ల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-మహ్మదాబాద్



మండల పరిధిలోని దేశాయిపల్లి గ్రామంలో మత్స్య శాఖ భవన నిర్మాణం ఏర్పాటు చేయాలని సోమవారం శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. శాసనమండలి ప్రాంగణంలో ఆత్మీయంగా కలిసి శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణానికి తన వంతు సహాయం సహకారం చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలో భూమి పూజ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవాలని ముదిరాజ్ సంఘం సభ్యులకు సూచించారు.ఈకార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు మూసా రాములు, సభ్యులు కొత్తపల్లి అంజయ్య, గాజుల చెన్నయ్య, గంగరాజు వెంకటయ్య, బెస్త తిరుపతయ్య, సత్తయ్య, చెన్నయ్య,అంజీలయ్య,కృష్ణయ్య,అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటాం : ఎంపీపీ



మిడ్జిల్ : ఆపదలో ఉన్న టీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా మని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. సోమవారం మండల కేంద్రం నికి చెం దిన విభూది నారా యణ అనారోగ్యంతో బాధపడుతు నిన్న మరణి ంచారు. ఈ విషయం వారి సంఘం పెద్దలు అయిన దుద్దుకురి రాములు,చంద్రయ్య ల ద్వారా తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి స్థానిక ప్రజాప్రతి నిధుల ద్వారా 5000 గ్రామ సర్పంచ్ రాధిక వెంకట్ రెడ్డి 3000 కలిపి మొత్తం 8000 కుటుంబ సభ్యులకు అందజేసిన అందజేశారు. వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ పద్మ మల్లయ్య,వార్డు సభ్యులు చంద్ర శేఖర్, గోపాల్ ముదిరాజ్ నాయకులు జగన్ గౌడ్,రాములు,చంద్రయ్య,శివ తదితరులు పాల్గొన్నారు

చిన్న చిన్న దేశాలు అభివృద్ధిలో పంతలో..

- ఒకప్పుడు వెనుకబడిన దక్షిణ కొరియా నేడు ఎంతో అభివృద్ధి
- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మన దేశం కంటే వైశాల్యంలో ఎంతో చిన్న చిన్న దేశాలు సైతం అభివృద్ధిలో దూసుకు పోతు న్నాయని...కానీ స్వాతంత్రం ఏర్పడిన తర్వాత దేశాన్ని పాలించిన కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల తీరువల్ల దేశం నేటికీ అభివృద్ధి చెందలేదని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఒకప్పుడు ఎంతో వెనుక బడిన దక్షిణ కొరియా లాంటి దేశాలు ఎంతో అభి వృద్ధి చెందాయని మంత్రి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వీరన్నపేట నీలకంఠ స్వామి దేవాలయం కమ్యూనిటీ హాల్ వద్ద ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు కాళ్ల శ్రీని వాసులు సహా ఆయన ఆధ్వర్యంలో బీజేపీ నాయ కులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయ కుడు నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సుమారు 100 మందికి పైగా మంత్రి సమక్షంలో అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి మంత్రి స్వాగతం పలికారు. అంతకుముందు నీలకంఠ స్వామి దేవాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి ప్రసం గించారు... ఇటీవల దక్షిణ కొరియాలో అధికారిక పర్యటన నిర్వహించామని, ఒకప్పుడు ఆర్థికంగా ఎంతో వెనుకబడిన ఆదేశం నేడు ప్రపంచంలోనే టాప్ టెన్ దేశాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. యునైటెడ్ సింగపూర్ మలేషియా లాంటి చిన్న చిన్న దేశాలు కూడా అభివృద్ధిలో భారతదేశానికంటే ఎంతో ముందున్నాయన్నారు. దేశాన్ని పాలించిన కాంగ్రెస్ బీజేపీ పార్టీల అర్థమర్థ విధానాల వల్లే దేశం అభి వృద్ధి చెందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ చిన్న జిల్లాగా మారడం వల్ల అభివృద్ధిలో వెనుకబడి పోతుందని అందరూ పేర్కొ న్నారని అయితే నేడు ఊహించని విధంగా అభివృద్ధిలో దూసు కుపో తున్నట్లు మంత్రి తెలి పారు. దేశ విదేశాల్లో ఉన్న పర్యాటక సొబగులను మహబూబ్ నగర్ కు తెస్తున్నామని ఆయన పేర్కొన్నారు. పర్యాటకంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి స్థానికుల జీవనోపాదులు పెంచుతామన్నారు. బైపాస్ రోడ్డు ఏర్పాటు చేస్తుండడం వల్ల వీరన్నపేటలో ఒక ఎకరా సుమారు రూ.2 కోట్లకు పైగా ధర పరుకుతోందని తెలిపారు. ఎన్నికల అప్పుడు మాత్రమే వచ్చి కులం మతం పేరిట రాజకీయం చేసే వాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, కో ఆప్షన్ సభ్యులు జ్యోతి, రామలింగం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు, పార్టీ నాయకులు లక్ష్మణ్, సత్యనారాయణ, నవ కాంత్, చంద్రకాంత్, వర్ద భాస్కర్, పాల్గొన్నారు.

'జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి '

మహబూబ్ నగర్ : జీవో నెంబర్ 51ని రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా అమలు చేసి మల్టీపర్పస్ విధానంతో గ్రామపంచాయతీ కార్మికులను గొడ్డు చాకిరికి గురి చేస్తున్నదని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పి.సురేష్ ధ్వజమెత్తారు. న్యాయమైన సమస్యల సాధనకై కార్మిక సంఘాల జేఏసీ నేతృత్వంలో గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట కొనసాగింది. కార్యక్రమంలో జేఏసీ భాగస్వామ్య కార్మిక సంఘాలైన ఐఎఫ్టియూ, సీఐటీయూ నేతలు వెంకట్ రాములు, పాండు,జే.నరసింహ,ఆంజనేయులు, రాములు గౌడ్, నాని, కృష్ణ, యాదయ్య,నాగన్న, అంజి, లక్ష్మి సురేఖ,దేవి,నాగలక్ష్మి,వెంకటమ్మ, పాల్గొన్నారు.



మహబూబ్ నగర్ : గ్రామపంచాయతీ సిబ్బంది సోమవారం జిల్లాలోని 16 మండలాల్లో ఉధృతంగా సమ్మె కొనసాగుతుందని నిరసన ప్రదర్శనలు వంట వార్పులు ఉధృతంగా కొనసాగు తుందని జేఏసీ చైర్మన్ నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు. కాంగ్రెస్, సీపీఐ(ఎం) ఇతర ప్రజా సంఘాలు మద్దతు ఇచ్చారని తెలిపారు. జిల్లాలోని భూత్పూర్ సమ్మె శిబిరంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జేఏసీ చైర్మన్ నల్లవెల్లి కురుమూర్తి, మహబూబ్ నగర్ రూరల్ ఎంపీడీవో కార్యాలయం ముందు ఐ ఎఫ్ టి యు నాయకులు వెంకట రాములు, కోయిలకొండ హన్వాడ, గండీడు, మహబూబాద్, మండలాల్లో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి వెంకటేష్ గౌడ్ పాల్గొని మద్దతు తెలిపారు. జడ్చర్ల రాజాపూర్ బాలనగర్ లో సిఐటియూ ఆధ్వర్యంలో వంటావార్పులు జరిగా యని తెలిపారు. మూసాపేట్ అడ్డాకుల దేవరకద్ర చింతకుంట మండలాల్లోనూ సమ్మె ఉధృతంగా కొనసాగుతుందన్నారు.

బాలానగర్:తమ సమస్యలను పరిష్కరించాలని గత ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎం చంద్రశేఖర్ సోమవారం మద్దతు తెలిపారు.నవ పేట మండలం కేంద్రములో రాష్ట్ర వ్యాప్త గ్రామపంచాయతీ సిబ్బంది నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపారు. టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలు పెంచాలన్నారు. రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె నవాబు పేట మండలం కేంద్రంలో చేపట్టిన సమ్మెకు టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పాల్గొని సంఘీభావం మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలన్నారు.

బాలానగర్ : రాష్ట్రవ్యాప్తంగా తమ సమస్యలను పరిష్కరించాలని గత ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న నిరవధిక పంచాయతీ కార్మికులు సోమవారం బాలానగర్ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి తమ మద్దతును తెలిపారు.

హన్వాడ : మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె ఐదవ రోజుకు చేరింది ఈ సందర్భంగా పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు చెన్నయ్య మాట్లాడుతూ మల్టీపర్పస్ అనే పేరు తీసేసి పనికి తగ్గ హెూదా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బాలు లక్ష్మమ్మ, వెంకట రాములు,రంగయ్య ,శ్రీనివాసులు బాలమ్మ ,నరసమ్మ ,వెంకటమ్మ ,పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : గ్రామపంచాయతీలకు ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలు పెంచాలని మండల అధ్యక్షులు జంగయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఐదు రోజుల భాగంగా కార్మికులు సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఐదు రోజుల నుండి సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్లు తిరుపతయ్య, మల్లేష్, సాయి ,వెంకటయ్య ,చెన్నయ్య అచ్చలయ్య ,బాలస్వామి ఉషయ్య, భాగ్యమ్మ ,మైసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల : గ్రామలల్లో పంచాయతీ కార్మికుల పై సర్పంచులు వేధింపులు ఆపాలని లేదంటే భారీ మూల్యాం చెల్లించుకోవలసి వస్తుందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్యయ్య హెచ్చరించారు. జేఏసీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె సోమవారం 5వ రోజుకు చేరుకున్నది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచులు పంచాయితీ బెదిరింపులకు పాల్పడవద్దని గుర్తు చేస్తున్నాం. సుప్రీంకోర్టు సమ్మె చేసుకునే హక్కు కార్మికులకు అందరికీ ఇచ్చిందని తెలియజేశారు. మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. కనీస వేతనాలు అమలు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని జీవో నెంబర్ 60 ప్రకారం 19500/- ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాగీ కృష్ణయ్యా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణికి 14 ఫిర్యాదులు



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 14 ఫిర్యాదులు అందాయని జిల్లా ఎస్పీ రక్షితకేమూర్తి తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి భార్యాభర్తలకు సంబంధించిన ఫిర్యాదులు ఒకటి భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు 9 పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు నాలుగు అందాయని ఆమె తెలిపారు. ఫిర్యాదుదారులతో స్వయంగా ఆమె మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించవలసిందిగా సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.

12న విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాల పిలుపు

ఆత్మకూర్ : రాష్ట్రంలో విద్యాసంస్థల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 12న బంద్‌కు పిలుపునిచ్చినట్లు ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ సంఘాల నాయకులు పేర్కొన్నారు. సోమవారం అమరచింత పట్టణంలో జీఎస్ భవనంలో విద్యార్థి సంఘాల నాయకులు ఏర్పాటు సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేటు ఫీజుల దందా కొనసాగుతున్నా ఇప్పటికీ ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని, మంత్రుల ఉప సంఘం తిరుపతిరావు కమిటీ రిపోర్టు బహిర్గతం చేయకపోవడం చూస్తే ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు ఉందన్నారు. విద్యాసంస్థలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వ పాఠశాలలో యూనిఫారాలు పూర్తిగా ఇవ్వలేదన్నారు. అనేక సమస్యలతో విద్యాసంవత్సరాలు ప్రారంభమైనా త్రాగునీరు, మధ్యాహ్న భోజనం బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో గత నాలుగేళ్ల నుండి ఫీజు రియంబర్స్‌మెంట్ కొరకు స్కాలర్‌షిప్‌లు 5,177 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కనీసం విడుదల చేయడం లేదన్నారు. కళాశాలలో, పాఠశాలలో, లెక్చరర్, టీచర్స్ లేరన్నారు. మధ్యాహ్న భోజనం సరిగ్గాలేక ఆహారం వికటించి విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారు. అందుకే ఈ రాష్ట్ర విద్యాసంస్థల్లోని సమస్యలను పరిష్కారం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థల బందుకు పిలుపు ఇస్తున్నామని, కావున ఈ బంద్‌కు విద్యార్థి లోకానికి విద్యార్థి సంఘాలు బంద్‌కు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు రమేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, రమేష్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థుల అవగాహన

వనపర్తి : సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశాల మేరకు కడుకుంట్ల మెడికల్ ఆఫీసర్ రస్మితరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని నాగవరంలో ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహం మరియు ప్రభుత్వం బాలుర కళాశాల వసతి గృహంలో విద్యార్థులకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ప్రభుత్వ వసతి గృహంలోని విద్యార్థులకు వ్యాధుల నివారణకు, దోమకాటుతో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభలే వ్యాధుల నివారణకు, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్య చర్యలు తీసుకోవాలని సూచించారు. దోమకాటుతో వచ్చే మలేరియా, డెంగు, మరియు చికెన్ గునుయా వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా వసతి గృహంలోని విద్యార్థులు ఆలౌట్, దోమతెరలు వాడాలనిన్నారు. వసతి గృహంలోని వంటగది పరిసర ప్రాంతాలు నీటి నిలువ లేకుండా పొడిగా ఉంచి శుభ్రత పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్.ఆంజనేయులు, మెడికల్ సిబ్బంది, వసతి గృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు 11వ పీఆర్సీ అమలు చేయాలి

వనపర్తి : మున్సిపల్ కార్మికులకు 11వ పీఆర్సీని అమలు చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్, ఇంజనీర్ భాస్కర్‌లకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సోమవారం అందజేశారు. జూలై 12న డీఎంఏ కార్యాలయం ఛలో హైదరాబాద్ ధర్నా ఉంటుందని ధర్నాకు అనుమతించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు 11వ పీఆర్సీ ప్రకారం రూ.19వేలు, రూ.22,750, రూ.31,040 ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాద భీమా సౌకర్యం రూ.25లక్షలు ఇవ్వాలని, రిటర్మెంట్ బెనిఫిట్ రూ.15లక్షలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వనపర్తి పట్టణ అధ్యక్షులు గద్దం కురుమయ్య, జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి, పట్టణ నాయకులు బాలు, కే.మాన్యం, చందు, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ మత్స్య రైతు దినోత్సవం వేడుకలు

వీపనగండ్ల : మండల కేంద్రంలో మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం జాతీయ మత్స్య రైతుల దినోత్సవం వేడుకలను మత్స్య కార్మికులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు సీహెచ్.వెంకటయ్య, మేకల సురేంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్య కార్మికుల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఎస్.రామకృష్ణ, పడిగన్న, బాలస్వామి మహేష్, పెంటయ్య, ధర్గేష్, సుబ్బయ్య, మద్దిలేటి, ఎల్లయ్య పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక..

ఆత్మకూరు : అమరచింత మున్సిపాలిటీలో మైనార్టీ సోదరుల షాపుల ప్రారంభోత్సవం మరియు నూతన దుకాణాల సముదాయానికి భూమి పూజ మొదలగు కార్యక్రమాలకు మంగళవారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి వస్తున్నట్లు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రమేష్, పట్టణ అధ్యక్షులు నరసింహులు గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముస్లిం, మైనార్టీ సోదరులకు మంజూరు చేసిన 5లక్షల రూపాయల సీడీపీ నిధులచే నూతనంగా నిర్మించిన ప్రారంభోత్సవం మరియు నూతనంగా నిర్మించనున్న దుకాణాల సముదాయానికి భూమి పూజ చేస్తారని వారు పేర్కొన్నారు. కావున ఇట్టి కార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నులిపురుగుల నివారణపై శిక్షణ కార్యక్రమం

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం నందు సోమవారం ఆత్మకూరు, అమరచింత మండలాల ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలకు జాతీయ నులిపురుగుల నివారణ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ శరత్‌కుమార్ మాట్లాడుతూ ఈనెల 20న ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసులోపు పిల్లలందరికీ వివిధ ప్రభుత్వ, ప్రైవేటు, అంగన్వాడి కేంద్రాలలో నులిపురుగుల నివారణ కార్యక్రమం ప్రారంభం అవుతుందని, ఇటి కార్యక్రమంలో అల్బెండజోల్ మాత్రలు 400 ఏం.జి. వేయుటకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆరోగ్య సూపర్వైజర్లు ఏ.సురేందర్ గౌడ్, అయుబ్ ఖాన్, మండల విద్యాధికారి భాస్కర్ సింగ్, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినులు ఉన్నత స్థాయికి ఎదగాలి : కలెక్టర్

వనపర్తి : విద్యార్థినిలు మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కోరారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీచైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూలో సానియా అనే విద్యార్థిని 500/480 మార్కులు సాధించి కళాశాల, టౌన్ టాపర్‌గా నిలిచింది. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెను శాలువా, పూలబోకేతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని సూచించారు. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ఖాజా కుతుబుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థినీలు కష్టపడి కాకుండా ఇష్టంతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పట్టుదలతో చదువుకొని వనపర్తి జిల్లాకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిశంకర్, జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా, రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు గోనూరు యాదగిరి, ఎండి. నిరంజన్, ఎండి.పాషాపాల్గొన్నారు.

మరుగుదొడ్ల సమస్యల పరిష్కరించాలని ధర్నా

నవతెలంగాణ -ఆత్మకూరు

అమరచింత మున్సిపాలిటీలో సోమవారం పురపాలక సంఘం కార్యాలయం ముందర అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని నాలుగో వార్డులో సామూహిక మరుగుదొడ్లు మంజూరు చేయాలని, అదేవిధంగా ఐదో వార్డులో అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లను పూర్తి చేయాలని నాలుగు, ఐదు వార్డులో బస్తీ దవఖానాలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పస్తుత వాతావరణ పరిస్థితులలో బహిర్భూమికి వెళ్లాలంటే మహిళలు భయపడుతున్నారని, కావున మరుగుదొడ్లు వెంటనే పూర్తి చేయాలని కోరారు.



ఈ కార్యక్రమంలో ఎస్.అనంతమ్మ, ఏ.ఆకాశవాణి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు రాజు, ఉపాధ్యక్షులు అజయ్, సీఐటీయూ నాయకులు బుచ్చన్న పాల్గొన్నారు.

వ్యాధుల నివారణ చర్యలు తీసుకోవాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

నవ తెలంగాణ -వనపర్తి

వాతావరణ మార్పులకు అనుగుణంగా వచ్చే వ్యాధులను అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జిల్లా అధికారులను ఆదేశించారు. జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణకు సంబంధించి సోమవారం ఉదయం ప్రజావాణి హాల్లో జిల్లాస్థాయి సమన్వయ



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని లైన్ డిపార్ట్మెంట్ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి మలేరియా, డెంగ్యూ, వాంతులు, విరేచనాలు వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. గ్రామ సర్పంచులకు, కార్యదర్శులకు, జిల్లా పంచాయతీ అధికార్లకు తగు సూచనలు ఇవ్వాలని, పరిసరాల పారిశుధ్యము దోమల నివారణ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో చేపట్టాలని సూచించారు. మున్సిపల్ అధికారులు తమ పరిధిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్య అధికారులు కార్యాచరణ పథకం సిద్ధం చేసుకుని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య సర్వే నిర్వహించి. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అందరికీ అవగాహన కల్పించాలన్నారు. నీటి సరఫరా లీకేజీలను వెంటనే మరమ్మత్తులు చేయాలని, బోరింగ్, నల్లాల వద్ద ప్లాట్ ఫామ్స్ వద్ద సరైన నిర్వహణ ఉండాలని ఆదేశించారు. దోమలు గుడ్లు పెట్టకుండా పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, మూతలు లేని ట్యాంకులు, ఖాళీ సీసాలు బయట కానీ టెర్రస్ పైన లేకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అవగాహన కొరకు కరపత్రాలు అందించి అవగాహన కల్పించాలని తెలిపారు. అంగన్వాడి, ఆరోగ్యశాఖ సూపర్వైజర్లను, ఆశా కార్యకర్తలను ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ద్వారా సమావేశపరిచి మలేరియా నివారణ పట్ల అవగాహన కల్పించాలని కోరారు క్షేత్రస్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలని వారిని భాగస్వామ్యం చేయాలని



సూచించారు. సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని హాస్టళ్లు, పాఠశాలలు, కార్యాలయాల్లో 100శాతం దోమల రహితంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మలేరియా, డెంగ్యూ వ్యతిరేక కార్యకలాపాలలో అందరూ పాలుపంచుకునే విధంగా చూడాలన్నారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మలేరియా నివారణ గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం జిల్లా వైద్య అధికారి డాక్టర్ రవిశంకర్ మాట్లాడుతూ జిల్లాలో 16 డెంగ్యూ, 6 మలేరియా హైరిస్క్ ప్రాంతాలుగా గుర్తించామని, కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

20న నులిపురుగుల నివారణ దినోత్సవం : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ -వనపర్తి

నులి పురుగుల నివారణ దినోత్సవం ఈ నెల 20వ తేదీన పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులకు ఆదేశించారు. నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ప్రజావాణి హాల్లో జిల్లాస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1-19 సంవత్సరాల వయసు గల బాల బాలికలు ప్రతిఒక్కరికి అల్బెండజోల్ మాత్రలు తినిపించే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, ఎంపీడీఓలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు సమన్వయం చేసుకొని 1-19 సంవత్సరాల ప్రతి ఒక్కరికి గుర్తించి టాబ్లెట్లు తినిపించలన్నారు. ముందుగా పిల్లల తప్పులు లేని జాబితా తయారు చేయాలని, జూలై 20న తప్పనిసరిగా ప్రతి ఒక్కరికి అల్బెండజోల్ టాబ్లెట్ వేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా తప్పితే వారిని గుర్తించి జూలై 27వ తేదీన అందే విధంగా పకడ్బందీగా



చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో మంచినీటి సౌకర్యం పుష్కలంగా ఉండే విధంగా చూడాలని తెలిపారు. జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ రవిశంకర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖల వారు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ పీడీ నర్సింహులు, జడ్పి సీఈఓ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 95 దరఖాస్తులు



నవతెలంగాణ -వనపర్తి

కలెక్టరేట్లోని ప్రజావాణి హాల్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి 95 దరఖాస్తులు అందాయని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులను వారం రోజులలో పౌరులకు సమాధానమివ్వాలని, ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేసిన తీవ్రమైన చర్యలు ఉంటాయని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. అక్కడికక్కడే ఫిర్యాదులు పరిష్కారం అయ్యే అర్జీలను ఎండార్స్మెంట్ ద్వారా అర్జీదారులకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని, అలా సాధ్యం కానీ అర్జీలను అసంపూర్తిగా ముగించకూడదని సంబంధించిన ఫైల్‌పై అధికారికి సర్క్యూలేట్ చేయాలని అధికారులకు సూచించారు.

అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- పది కిలోమీటర్ల పాదయాత్ర విజయవంతం
- కలెక్టరేట్‌ను భారీగా ముట్టడించిన అంగన్వాడీలు

వనపర్తి : రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీలందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. అంగన్వాడీల అఖిల భారత కమిటీ పిలుపుమేరకు నిరసన దినం, డిమాండ్స్ డే, 10 కిలో మీటర్ల పాదయాత్రను సోమవారం విజయవంతం చేశారు. నల్లచెరువు కట్టనుంచి పాత బజారు, గాంధీచౌక్, కమాన్ చౌరస్తా, శంకర్ గంజి, రాజీవ్ చౌక్, బస్టాండ్ మీదుగా మర్రికుంట, జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పాదయాత్ర చేపట్టారు. భారీ పాదయాత్రలో వెయ్యి మంది అంగన్వాడి టీచర్లు, మినీ వర్కర్స్, హెల్పర్స్ నల్ల చీరలతో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టి, కార్యాలయ ప్రధాని గేటు దగ్గర ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ తీర్మానం ప్రకారం కార్మికులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి వ్యవస్థకు రద్దు చేసే నూతన జాతీయ విద్యా



విధానాన్ని రద్దు చేయాలన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏవో ధర్నా కేంద్రానికి రావడంతో డిమాండ్లతో కూడిన వినిపత్రాన్ని అందజేశారు. దీనిని ప్రభుత్వానికి పంపించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బి.నిక్సన్, జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, గోపాలకృష్ణ, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, నాయకులు మద్దిలేటి, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు కవిత, జ్యోతి, రాధా, సంధ్యారాణి, వెంకటేశ్వరమ్మ, నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి



వీపనగండ్ల : గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గీత కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గీతా కార్మిక సంఘం జిల్లా నాయకులు రామచంద్రయ్యగౌడ్ మాట్లాడుతూ గీతా కార్మికులకు మోటార్ సైకిలను ఇవ్వాలని, లక్ష రూపాయల రుణాలు కూడా గీత కార్మికులకు, పేద గౌడ్ అన్నలకు, ఇవ్వాలన్నారు. 560 జీవో ప్రకారం సొసైటీలకు, టీఎఫ్టీలకు, 5 ఎకరాల భూమి ఇచ్చి భూమి చుట్టూ ఫెన్సింగ్ కంచ ఏర్పాటు చేయాలన్నారు. తాటి, ఈత చెట్లను పెంచి గీత కార్మికులకు ఉపాధి కల్పించాన్నారు. కార్యక్రమంలో తెలంగాణ గీతా కార్మికుల సంఘం జిల్లా నాయకులు రామన్‌గౌడ్, ఎస్.వెంకట స్వామి గౌడ్, కురుమూర్తి గౌడ్, రవీందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ఎంబీబీఎస్ చదవాలన్న కల కలగానే మిగిలింది....

- మధ్యలో ఆగిపోయిన ఎంబీబీఎస్ విదేశీ విద్య
- దాతల సహాయం కోసం ఎదురుచూపు

నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు పట్టణ కేంద్రానికి చెందిన రాజ్యలక్ష్మి ఆశీర్వాదంల పెద్ద కుమారుడు అభిషేక్ కజకిస్తాన్ దేశంలో ఎంబీబీఎస్ రెండవ సంవత్సరం పూర్తి చేసుకున్నాడు. కానీ ఫీజు కట్టలేక పరీక్షలు రాయలేదని అభిషేక్ తల్లిదండ్రులు వాపోయారు. ఇప్పటికే ఉన్న అర్ధ ఎకర భూమి, రెండు ప్లాట్లను అమ్మి చదివించామన్నారు. పరిస్థితులు బాగుంటాయని ఏ ఇబ్బంది లేకుండా తమ కుమారుడు ఉన్నదాంట్లో ఎంబీబీఎస్ విద్యను పూర్తి చేసుకుంటాడని భావించిన తల్లిదండ్రులు ఇప్పుడు ఫీజులు కట్టలేని స్థితిలో దిక్కుతోచక చదువు మధ్యలో ఎక్కడ ఆగిపోతుందోనని భయపడుతూ దాతల సహాయం కొరకు ఎదురుచూస్తున్నారు.ప్రజా ప్రతినిధులు,



అధికారులు, దాతలు స్పందించి ఆర్థిక సహాయం అందించి తమ కుమారుని చదువుకు సహకరించాలని వారు వేడుకుంటున్నారు. దాతలు ఈ క్రింది నెంబర్ కు ఫోన్ ద్వారా 9989872003 సంప్రదించి ఆర్థిక సహాయం గూగుల్ పే నంబర్ 2681 599 513 కి అందించాలని కోరారు.

టప్ప నరసింహాకి సన్మానం

రేవల్లి : రేవల్లి మండల కేంద్రంలో ముదిరాజుల సంఘం కోసం పోరాడిన టప్ప నరసింహ, గత 20ఏళ్లగా బాధ్యతతో ఐక్యతను చేసి అప్పగించిన పనులలో సక్రమంగా నిర్వహించి, రేవల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేయడమే కాకుండా ముదిరాజ్ కమిటీకి కోసం ఎనలేని సేవాలాందించాడని టప్ప నరసింహ్మకి "జాతీయ మత్స్య రైతు దినోత్సవం" సందర్భంగా పూలమాలతో శాలువా కప్పి సంఘం సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ముదిరాజ్ బంధువులు, రాజు, రాజయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బీసీ గర్జన సభను జయప్రదం చేయండి : పీసీసీ డెలిగేట్ శంకర్ ప్రసాద్

వనపర్తి : రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 50శాతం ఎమ్మెల్యే సీట్లను కేటాయించాలని కోరుతూ త్వరలో ఏర్పాటు చేయనున్న బీసీ గర్జన సభను జయప్రదం చేయాలని పీసీసీ డెలికేట్ శంకర్ ప్రసాద్ జిల్లా ప్రజలను కోరారు. జిల్లా కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శంకర్ ప్రసాద్‌తో పాటు పీసీసీ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం రాహుల్ గాంధీ బీసీలకు, యువతకు ప్రకటించిన 50శాతం ఎమ్మెల్యే సీట్లను తెలంగాణలో బీసీలకు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో బీసీలకు 40శాతం కేటాయిస్తామని పీసీసీ ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు అడుగులు ముందుకు వేసి, బీసీ ఐక్యవేదిక పెట్టబోతున్నారన్నారు. బీసీ గర్జనకు కంకణం కట్టుకున్న సందర్భంగా మొన్న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో హనుమంతరావు, కత్తి వెంకటస్వామిలతో సమావేశం ఏర్పాటు చేసి వనపర్తి నుండి మమ్మల్ని పిలవడం జరిగిందన్నారు. మాకు ఇచ్చిన బాధ్యతల ప్రకారం వనపర్తి నియోజకవర్గంలో ఉన్నటువంటి ఏడు మండలాలు, మున్సిపాలిటీలలో బీసీలను జాగృతం చేసి బీసీ ఐక్య వేదిక ద్వారా ప్రతి ఊరు ప్రతి మండలం తిరిగి బీసీ గర్జనకు పెద్ద ఎత్తున జాగృతం కావాలని సూచించారు. వనపర్తి లాంటి బీసీ జనాభా అధికంగా ఉన్న సీట్లను బీసీలకు ఇవ్వాలని ఒత్తిడి తేవాల్సిందన్నారు. దామాషా ప్రకారం మా సీట్లు మేము సాధించుకుంటామన్నారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, మాజీ మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మి, మాజీ యువత అధ్యక్షులు నందిమల్ల చంద్రమౌళి, శేఖర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ -పెబ్బేరు

సమస్యల పరిష్కారం కోసం పెబ్బేరు మండల అభివృద్ధి కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మెకు మండల కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది డిమాండ్స్‌ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వీరస్వామి నాయుడు, మాజీ సర్పంచులు సురేందర్ గౌడ్, నరేందర్, మాజీ డైరెక్టర్ రాములు, టౌన్ మైనారిటీ ప్రెసిడెంట్ జహంగీర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వల్లపురెడ్డి హేమంత్ రెడ్డి, శాఖపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతయ్య పాల్గొన్నారు.

వనపర్తి : గ్రామపంచాయతీ కార్మికుల పని విధానంలో మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారానికి 5వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సఫాయి కార్మికులారా సలాం అన్న సీఎం కేసీఆర్. కార్యక్రమంలో నాయకులు రామచంద్రయ్య, హనుమంతు నాయక్, శ్రీనివాసులు, చంద్రయ్య, రాములు తదితరులు ఉన్నారు.

పాన్‌గల్ : మండల కేంద్రంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం 5వ రోజు సమ్మెలో భాగంగా బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకం చేసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సుబ్బయ్య, సూర్యవంశం, రాము, గ్రామపంచాయతీ జేఏసీ నాయకులు, పెంటయ్య, ఆది స్వామి, యాదగిరి, బిసమ,నాగన్న, సుగ్రీవుడు, బాలస్వామి, వెంకటయ్య, బాలయ్య ఆంజనేయులు రెడ్డి, నాగమణి, నాగ శేషమ్మ, ఎల్లమ్మ సిద్దయ్య, వివిధ గ్రామాలకు సంబంధించిన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రేవల్లి : మండలం కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఐదు రోజులగా "జీపీ కార్మికుల" సమ్మె కొనసాగుతోంది. సీఐటీయూ అధ్యక్షుడు అరుణకుమార్, జీపీ కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నులిపురుగుల నివారణ (ఎన్‌డీడీ) శిక్షణ

పెబ్బేరు : పెబ్బేరు ప్రాథమిక కేంద్రం ఆధ్వర్యంలో పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని మానవ వనరుల భవనంలో పెబ్బేరు, శ్రీరంగాపురం మండలాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాల, కేజీబీవీ, ఎంజేపీటీ, మోడల్ స్కూల్, పాలిటెక్నిక్ కళాశాల నుండి వచ్చిన ఉపాధ్యాయులకు వైద్య అధికారి డాక్టర్ రాముడు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో మండల విద్య అధికారి జయరాములు, ప్రధాన ఉపాధ్యాయురాలు, వరలక్ష్మి, ఎంపీహెచ్ఈఓ శివప్ప, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, తిరుపతయ్య వివిధ స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

పెబ్బేరు : పెబ్బేరు మండలంలోని రంగాపూర్ గ్రామానికి పేద కుటుంబానికి చెందిన కావలి భాను ప్రకాష్ హైదరాబాద్ %ూాబతీశీతీు%'%ం% కాలేజీ లో బీటెక్ %జూా% లో సీటు సాధించాడు,తల్లి ఆర్థిక సోమత లేక చిన్న టీ కొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు.దీంతో ఆ బాలు డు కష్టపడి ఇంటి దగ్గర ఉండి చదివి సీటు సాధించారు. చదువు పూర్తి చేయాలంటే ఇంక 3 సంవత్సరాలు పడుతుంది.దీంతో డబ్బు లేక ఆలోచనలో పడ్డారు, రంగాపూర్ లో ఎన్ కృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి గ్రామానికి చేరుకొని సోమవారం ఉదయం రంగాపూర్ వాల్మీకి విగ్రహం దగ్గర వాల్మీకుల సమక్షంలో 50వేల రూపాయలను కావలి భారతమ్మ కుమారుడు కావలి భాను ప్రకాష్‌కు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. 3సంవత్సరాలకు గాను మొదటి టర్మ్ ఫీజు 50వేల రూపాయలను సోమవారం వారి తల్లి భారతమ్మ కు అందజేశారు, .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గట్టయ్య,పెద్దింటి వెంకటేష్, కావలి కురుమయ్య,కావలి వెంకటయ్య,కావలి భాస్కర్, బండమీది లక్ష్మన్న,కొండన్న, సూర్య ప్రకాష్,మండ్ల నరేష్, బాలకృష్ణ,ఎద్దుల నరేష్, మల్లయ్య,చెన్నయ్య, కురుమన్న,వినోద్,విజయ్, కురుమయ్య,అనిల్, నాగరాజు,భగవంతు,మహేష్, మిద్దె రాములు,కుమ్మరి బుచ్చన్న,కుమ్మరి శివ, రాములు,కావలి రవికుమార్, తదితరులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గొల్ల కురుమల ఆర్థికాభివృద్దే ప్రభుత్వ ధ్యేయం..

- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్..

నవ తెలంగాణ- వెల్దండ

ముఖ్య మంత్రి కేసీఆర్ గొల్ల కురుమలను గొర్రెల పంపిణీ ద్వారా ఆర్థికాభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాగాయిపల్లి,చౌదర్ పల్లి గ్రామాలకు చెందిన12 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గొర్రెలను పంపిణీ చేశారు. అనంతరం మెండే లక్ష్మి దేవి కి సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ .38 వేల చెక్కును అందచేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి విజయ , బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భూపతి రెడ్డి రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు భాస్కర్ రావ్ , పశు వైద్య అధికారులు శ్యామ్ సుందర్, నరేష్ రెడ్డి , సర్పంచులు గాలమ్మ ,రామస్వామి,బక్య నాయక్,ఎంపీటీసీలు వెంకటయ్య , మోతిలాల్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ రుక్కయ తదితరులు పాల్గొన్నారు.



రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండలంలోని కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు 18.06.23 లోపు అర్హత ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి రమేష్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.18-59 వయస్సు ఉన్న రైతులు రైతు భీమా పథకానికి అర్హులు అని ఆయన తెలిపారు. రైతు బీమా దరఖాస్తులకు 05.08.2023 ఆఖరి గడువు అని తెలిపారు. రైతు స్వయంగా వచ్చి దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్ బుక్, రైతు ఆధార్ కార్డు కాపీ, నామినీ ఆధార్ కార్డు కాపీ ఇచ్చి వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర దరఖాస్తు చేసుకోవాలని, అదేవిధంగా రైతులు ఇట్టి సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఇంటింటికీ టీడీపీ

నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్

నేడు కొల్లాపురం మండల కేంద్రంలో గల చౌటబెట్ల, నర్సింగాపురం, బోయల పల్లె గ్రామాలలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమం చేశామని కొల్లాపూర్ నియోజక వర్గ టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ పగిడాల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ద్వారా గ్రామాలలో ప్రతి ఇంటికి గడపగడపకు తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. వాటిని నమోదు చేసుకొని రాబోయే ఎన్నికలలో తనకు అవకాశం ఇస్తే అన్ని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ప్రజలకు వారు తెలిపారు. అదేవిధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్ళు గడుస్తున్న ఇంతవరకు పేదలకు రేషన్ కార్డులు, పెన్షన్లు, నిరుద్యోగ భృతి, దళిత బంధు, బీసీ బంధు, దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన ప్రభుత్వం ఆ పథకాలను సరిగ్గా అమలు చేయకుండా పబ్బం గడుపుకుంటున్నారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 08 ఫిర్యాదులు

నవతెలంగాణ - కందనూలు

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 08 మంది ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ శ్రీ కె మనోహర్ గారు స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

గ్రామపంచాయతీ కారోబార్ మృతి

వంగూరు : అనారోగ్యంతో ఎంతో కాలంగా బాధపడుతూ వంగూరు గ్రామపంచాయతీ కారోబారు షేక మహాద్ సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. అది తెలుసుకున్న గ్రామపంచాయతీ సిబ్బంది అక్కడికి చేరుకొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారోబారుగా వీరి యొక్క తండ్రి ఎన్నో సంవత్సరాలు సేవలందించిందని మరియు కొడుకు షేక్ అహ్మద్ కూడా చాలా సంవత్సరాలు కారోబార్ గా గ్రామపంచాయతీ సేవలందించి ఇకనుండి లేకపోవడం చాలా బాధాకరమని గ్రామపంచాయతీ సిబ్బంది అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బండపల్లి శివరాములు బాల నారాయణ రాఘవేందర్ కృష్ణయ్య పర్వతాలు ఎంకమ్మ వెంకటయ్య తదితరులు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పేదలకు అండ

వంగూరు : సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. సోమవారం వంగూరు మండలంలోని పోల్కంపల్లి గ్రామానికి చెందిన హాజ్రట్ పాష కు మంజూరైనా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 60వేల రూపాయల చెక్కును హైదరాబాద్ లో తన నివాసంలో అందజేశారు . కార్యక్రమం లో నాయకులు రహీం పాల్గొన్నారు.

పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచాలి

అచ్చంపేట : మండలంలో జోగ్య తండ, చన్య తండ, కిష్ట తండ, కోర్ర తండ, బ్రాహ్మణపల్లి, సిద్దాపూర్ పాఠశాలలను సోమవారం సెక్టోరియల్ అధికారి ఎండి షర్ఫుద్దీన్ పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. పఠనోత్సవంలో భాగంగా విద్యార్థులచే పుస్తకాలను పఠనం చేయించి వారిలో పఠనాసక్తిని పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల అభ్యసనానికి గ్రంథాలయాలు ఎంతగానో తోడ్పడుతాయి. గ్రంథాలయ పీరియడ్ ను ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కచ్చితంగా నిర్వహించాలని, ప్రతిరోజు ఉదయం ప్రార్థనలో, తరగతి గదిలో పఠణ కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు.

కొత్త మత్స్యకారుల సహకార సంఘాల నమోదులో నాగర్ కర్నూలు జిల్లా అగ్రగామి

నవ తెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూలు జిల్లాలో ఇటీవలే నిర్వహించిన ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మత్స్యకారుల సభ్యత్వ నమోదులో నాగర్కర్నూల్ జిల్లా రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచినందుకు సోమవారం హైదరాబాదులో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర మత్స్యశాఖ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆధర్ సిన్హా, కమిషనర్ లచ్చిరామ్ భూక్యలు నాగర్ కర్నూల్ జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ లక్ష్మప్పను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ లక్ష్మప్ప మాట్లాడుతూ జిల్లాలో లోతట్టు చేపల వేటను లాభదాయకమైన వృత్తిగా మార్చిందన్నారు. నాగర్ కర్నూలు జిల్లాలో మత్స్యకారుల సహకార సంఘాల సంఖ్య 2014-15లో 139 నుండి 2022-23 నాటికి 224 కి పెరిగిందన్నారు. సభ్యత్వం 12500 నుంచి 16200 కు పెరిగిందన్నారు. అదేవిధంగా, చేపల ఉత్పత్తి 2014-15లో 4 వేల మెట్రిక్ టన్నులకు ఉండగా 2023 ప్రస్తుతానికి 14 వేల మెట్రిక్ టన్నులకు పెరిగిందన్నారు. ఫలితంగా జిల్లాలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో మత్స్య సంపద కీలక పాత్ర పోషించిందన్నారు.

12న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్

నవ తెలంగాణ కందనూలు


వామపక్ష విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో జరిగే జూలై 12 బంద్ జయప్రదం చేయాలని కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్ , జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 5100 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్ ,ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, కేజీ టు పీజీ ఉచిత విద్య అందించాలని,సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రించాలని, మన ఊరు మన బడి పథకంలో ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ చేర్చి అభివృద్ధి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సరిపడా నిధులు కేటాయించాలన్నారు. విద్యారంగంలో ఖాళీగా ఉన్న 25వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, జిల్లాలో ఖాళీగా ఉన్న ఎంఈఓ రెగ్యులర్ పోస్టులను నియమించాలన్నారు. ఇప్పటివరకు మన ఊరు మనబడి పథకానికి మొదటి దశలో మూడు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తానన్న ప్రభుత్వం, కేవలం 600 కోట్లు మాత్రమే ఖర్చు చేసి 40 శాతం పాఠశాలను మాత్రమే పూర్తి చేసిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు విద్యాసంస్థల బంద్ కు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో వామపక్ష విద్యార్థి సంఘం నేతలు కార్తీక్, గణేష్, మధు, సోమశేఖర్, మల్లికార్జున్, రాము ఇతరులు పాల్గొన్నారు

కొల్లాపూర్ రూరల్ : విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం జూన్ 12న పాఠశాలలు ఇంటర్ కళాశాలల రాష్ట్రవ్యాప్తంగా బంద్ చేస్తున్నట్టు ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఏ రామకృష్ణ తెలిపారు. కొల్లాపూర్ మండల పరిధిలోని అన్ని కళాశాలలు పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 12న పాఠశాలలు ఇంటర్ కళాశాలల రాష్ట్రవ్యాప్తంగా బంద్ ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్యాలు విద్యాసంస్థల బంద్ కు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు ఎస్ తరుణ్ వంశీ చందు వినయ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె దవాఖానాల నిర్మాణంతో ప్రజలకు మెరుగైన వైద్యం

నవతెలంగాణ -కల్వకుర్తి

గ్రామీణ ప్రాంతాలలో పల్లె దవాఖానాల ఏర్పాటుతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందే అవకాశం ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీ తో పాటు మండలంలోని మార్చాల, జీడిపల్లి, వెంకటాపూర్ తాండ, సుద్దకల్, తుర్కలపల్లి, తర్నికల్ గ్రామాలలో పల్లె దవాఖానాల భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే సోమవారం భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మనోహర, మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, మార్కెట్ మాజీ చైర్మన్ వట్టెపు బాలయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు అధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు.



అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్, అంగన్వాడి టీచర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పార్వతమ్మ



నవ తెలంగాణ - కందనూలు

అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ పార్వతమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అంగన్వాడి ఉద్యోగుల దేశవ్యాప్త నిరసన దినంలో భాగంగా నాగర్కర్నూల్ పట్టణ కేంద్రం నుండి కొల్లాపూర్ చౌరస్తాలో గల కలెక్టర్ కార్యాలయం వరకు ఐదు కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులకు గ్రాడ్యుటి చెల్లించాలని కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ఐసిడిఎస్ కు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. తల్లుల కమిటీ చైర్మన్గా విద్యార్థుల తల్లిలను మాత్రమే నియమించాలని అంగన్వాడి ఉద్యోగులపై వేధింపులు ఆపాలని ఎన్ హెచ్ టి ఎస్ అప్ ను రద్దు చేయాలని కోరారు. జీవో నెంబర్ 14 19 8 లను రద్దు చేయాలని అంగన్వాడి ఉద్యోగులకు కూడా కల్యాణ లక్ష్మి షాది ముబారక్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు 2017లో పెంచిన 15 వేతనాన్ని నేటికీ అమలు చేయకపోవడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. పిడి కార్యాలయంలో ఉండే విజ్ఞాన్ అనే అధికారి నిరంతరం అంగన్వాడీలను వేధిస్తున్నారని అతనిపై చర్యలు గైకొనాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు హక్కుల సాధన కోసం భవిషత్ పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి జి అశోక్ యూనియన్ అధ్యక్షురాలు మాసమ్మ, కోశాధికారి చంద్రకళ, ప్రజా సంఘాల నాయకులు ఎం శ్రీనివాస్ ,ఎం తారా సింగ్ ,అంగన్వాడీ ఉద్యోగులు శాంతమ్మ జహీరా సువర్ణ పద్మ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

- నిర్మాణం కోసం 15 లక్షల రూపాయలు ఇవ్వాలి
- ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో తాహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా



నవతెలంగాణ -బల్మూరు

బల్మూరు మండలంలోని వివిధ గ్రామంలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలందరికీ కూడా ప్రభుత్వ భూములలో ఇళ్ల స్థలాల పంపిణీ చేయాలని ప్రజా సంఘాల పోరాట వేదిక మండల కన్వీనర్ శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బల్మూరు మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజాసంఘాల పోరాట వేదిక కన్వీనర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రభుత్వము స్పందించి ఆయా గ్రామాల్లో ప్రభుత్వ భూమిని గుర్తించి ఇళ్ల స్థలాలు లేనటువంటి పేదలకు పట్టాలు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. బల్మూరు మండల కేంద్రంలోని గోదల్ రోడ్డు లో ఉన్న సర్వే నెంబర్ 26/25 గతంలో సీపీఐ(ఎం) పార్టీ ప్రజాసంఘాలు పోరాటాలు చేస్తే 116 మందికి పట్టాలు పంపిణీ చేసి ఆ భూములలో ఎలాంటి సౌకర్యం కల్పించకపోవడం వలన ఇల్లు నిర్మాణం చేసుకోలేకపోయారని ప్రభుత్వాన్ని వారు గుర్తు చేశారు. అ స్థలంలో గత నాలుగేళ్ల నుంచి ఇల్లు నిర్మాణం చేసుకోవాలని పేదలు భూమిపైకి వెళుతుంటే ఇండ్లు నిర్మాణం చేసుకొని ఇవ్వకుండా ప్రభుత్వం అడ్డుకుంటుందని ఇది సరైన పద్ధతి కాదని ప్రభుత్వ అధికారులను వారు అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచన చేసి నిరుపేదలందరికీ హక్కు పత్రాలు కల్పించి ఇండ్ల నిర్మాణం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 15 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.బలుమూరు మండల కేంద్రంలో వారం రోజులలో ప్రభుత్వ భూమిని లేబౌట్ చేసి పట్టాలు పంపిణీ చేయకపోతే ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు ఆక్రమించుకుంటామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎండి లాల్ మహమ్మద్, ఆంజనేయులు, కృష్ణయ్య,రాయుడు శ్రీరామ్, లక్ష్మమ్మ, షరీఫా, ఇళ్ల స్థలాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల వంటావార్పు





కందనూలు : గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేసి వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె ఐదవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు మరణిస్తే 10 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వమే చెల్లించాలని అక్రమంగా తొలగింపులు ఆపాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు రామకృష్ణ వెంకటస్వామి తిరుపతయ్య రమేష్ శివ బాల పేరు తదితరులు పాల్గొన్నారు

వంగూరు : గ్రామపంచాయతీ కార్మికులపై చిన్నచూపు చూడటం ప్రభుత్వానికి తగదని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి సల్వాది లింగమయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు సోమవారం వంగూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో జరుగుతున్న 5 రోజు సమ్మె సందర్భంగా వంటావార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. సమ్మె శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు జగపతిరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శ్రీ ఆంజనేయులు బి బాలస్వామి సమ్మె శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతును తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు మౌలాన్ ఉపాధ్యక్షులు రాఘవేందర్ రమేష్ సహాయ కార్యదర్శులు జనార్ధన్ లక్ష్మణ్ రేణుక లక్ష్మమ్మ బాల నారాయణ, కృష్ణయ్య, సత్యనారాయణ వివిధ గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

తెలకపల్లి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని నాగర్ కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్ అన్నారు సోమవారం మండల పరిధిలో కూడా జీపి కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోనీ నెహ్రూ చౌరస్తాలో తెలంగాణ గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో 5వ రోజు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె లో పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోపాసు లక్ష్మణ్ మండల అధ్యక్షులు ఎండి సైదులు, ప్రధాన కార్యదర్శి లింగస్వామి, సహాయ కార్యదర్శులురాములు, రామకృష్ణ,పెంటయ్య, ఉపాధ్యక్షులు వెంకట లక్ష్మయ్య,పార్వతమ్మ ,రాజు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మండల సీఐటీయూ కన్వీనర్ ఇంద్రకంటి బాలస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని బస్ షెల్టర్ ముందు తెలంగాణ గ్రామపంచాయతీవర్కర్స్ యూనియన్ మరియు సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రవ్యాపి రంగా కొనసాగుతున్న సమ్మె సోమవారం నాటికి 5వ రోజుకు చేరుకుంది. ఈ మండల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మరియు మండల సీఐటీయూ కన్వీనర్ ఇంద్రకంటి బాలస్వామి, మండలగ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సెక్రటరీ చంద్రయ్య, సిద్దయ్య, గ్రామపంచాయతీ కార్మికులు బోలుగం సాయిరాం, చంద్రమ్మ ,పగిడాల హరీష్, దేవరపాగా రవి, జి ఎల్లయ్య ,బి హంస, వి రాములమ్మ, జలాల రేణుక, మల్లయ్య ,మదిలేటి, రవి, రాఘవేందర్, ఎల్లమ, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండల కేంద్రం యందు నిర్వహించినటువంటి తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ 5వ రోజు సమ్మె కార్యక్రమంలో వంటావార్పు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మండల కార్యదర్శులు మల్లేష్ మైబూస్ దస్తగిరి స్వామి కథాల్ రుక్మద్దీన్ సురేష్ పరశురాములు రామచందర్ వెంకటయ్య బుచ్చన్న లక్ష్మయ్య చిట్టెమ్మ రామేశ్వరమ్మ బంగారమ్మ కేశమ్మ లక్ష్మమ్మ నరసమ్మ చెన్నమ్మ పాల్గొన్నారు.

బల్మూరు : జీపి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న సమ్మెలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో ఊరేగింపుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ తమకు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మెలో పాల్గొనడం జరిగిందని ఎందుకు ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల కార్మికులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాల పెంపు పర్మినెంట్ చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్ లను పంచాయితీ సహాయ కార్యదర్శులుగా నియమించాలనికోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామ పంచాయితీ కార్మికుల నిరవధిక సమ్మెలో (కొల్లపూర్ పట్టణంలో)పాల్గొని వారికి కొల్లాపూర్ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ పగిడాల శ్రీనివాసులు మద్దతు తెలిపారు.

తాడూర్ : తాడూరు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో గ్రామపంచాయతీ కార్మికులు ఐదవ రోజు సమ్మెను నిర్వహించారు ఈ సందర్భంగా అంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని కాళీ చాలని వేతనాలతో తమ కుటుంబాలు గడవక చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గ్రామంలోని వాడు వాడను శుభ్రం చేసి మేజి సైతం ఎత్తివేసి పంచాయతీలను శుభ్రంగా తీర్చిదిద్దినటువంటి ఈ కార్మికులను ప్రభుత్వాలు విస్మరమించడం తగదని అన్నారు ఆయవైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం చేసి రోడ్ల పైన బయట ఇస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు బాలయ్య జంగయ్య భరత్ శివ చెన్నమ్మ నరసమ్మ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

తిమ్మాజీపేట : గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గత ఐదు రోజులుగా చేస్తున్న సమ్మె తిమ్మాజీపేట మండల కేంద్రంలో సోమవారము కొనసాగింది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పిస్తూ కనీస వేతనం పెంచాలని బీమా కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం మండల నాయకులు రమేష్ వెంకటయ్య సూర్యం బాలరాజ్ సురేందర్ మల్లికార్జున్ కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

వెల్దండ : రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని బిజెపి మండల అధ్యక్షుడు యెన్నం విజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ కార్మికుల 5వ రోజు చేస్తున్న సమ్మెకు మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులతో వెట్టి చాకిరి చేపిస్తుందన్నారు. శ్రమదగ్గ వివేతనం వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జంగయ్య యాదవ్ , మాజీ మండలాధ్యక్షుడు బాలస్వామి తదితర కార్మికులు పాల్గొన్నారు.

ఫిజిక్స్ అరుణ్ కు సన్మానం

కందనూలు : జిల్లా కేంద్రానికి చెందిన ఫిజిక్స్ లెక్చరర్,కవి, రచయిత, శ్రీ కళావేదిక జాతీయ సహాయ కార్యదర్శి ఫిజిక్స్ అరుణ్ కుమార్ ఆదివారం హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వత సాహిత్య పరిషత్‌లో శ్రీ కళావేదిక హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 121వ జాతీయ కవి సమ్మేళనంలో సన్మానం పొందారు.ఈ సందర్భంగా ఫిజిక్స్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి సంబంధించినంత వరకు ఈ శతాబ్దం నాదే అన్న మహాకవి శ్రీశ్రీ మాటలు నిజమైనాయని ఆ స్ఫూర్తితో డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో ఎన్నో ప్రపంచ రికార్డులతో సహా 121 జాతీయ శతాధిక కవి సమ్మేళనాలు నిర్వహించరని త్వరలోనే నాగర్ కర్నూల్ లో జాతీయ శతాధిక కవి సమ్మేళనం నిర్వహించాలని అనుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరి శంకర్,జాతీయ కమిటీ సభ్యులు కొల్లి రమావతి,చిట్టే లలిత, భాగ్యలక్ష్మి,ఈశ్వరీభూషణం,నూక సంపత్,రిషితణుకు,సతీష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

కేఎల్ఐ కాల్వ బాటను ఆక్రమించిన వారిపై చర్య తీసుకోవాలి

తాడూర్ : మండల పరిధిలోని యాదిరెడ్డిపల్లి గ్రామంలో కే ఎల్ ఐ కాల్వకు సంబంధించినబాటను ఒక సైడు బందు చేయడంతో రైతులు కు ఇబ్బందులు పడుతున్నారని మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చింతసత్తి అన్నారు సోమవారం సంబంధించిన బాటను రైతులతోపాటు పొలాలలోకి వెళ్లి పరిశీలించారు ఆయన మాట్లాడుతూ పొలంలోకి వెళ్లాలంటే కాల్వకు మధ్యలో ఒక పైపు నిర్మించుకొని వెళ్తున్నారు. ప్రవాహం ఎక్కువైనప్పుడు ఈ పైపులో నీళ్ల పట్టక పొలాలు పాడయే పరిస్థితి ఉంది కాబట్టి కాల్వకు రెండు వైపులా బాటలను ఎవరు ఆక్రమించుకోకుండా ఉండాలని నాగర్ కర్నూల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు వినతి ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు యాదిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు కర్నే శ్రీనుతాడూరు మండలాధ్యక్షుడు చింత కురుమూర్తి జర్నల్ సెక్రెటరీ మారేడు కురుమయ్య కాశీ విశ్వనాథ్ రైతులు గ్రామస్తులు నిరంజన్ బాలస్వామి తోగరు చెన్నయ్య, రాములు, కురుమూర్తి, భీమయ్య, వెంకటయ్య, చెన్నయ్య బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారమే భోజనం అందించాలి:ఎంపీడీవో

నవతెలంగాణ - తిమ్మాజీపేట

విద్యార్థులకు మెనూ ప్రకారమే భోజనాన్ని అందించాలని ఎంపీడీవో కరుణశ్రీ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆమె సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె వంటశాలలో విద్యార్థుల కోసం వండిన వంటకాలను పరిశీలించారు. పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనేది ప్రభుత్వ ఉద్దేశమని వారికి విద్యతోపాటుగా నాణ్యమైన భోజనం అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు చుట్టుప్రక్క ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు ఉంటారని వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయురాలిపై ఉంటుందని విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె వారికి సూచించారు. ప్రత్యేక అధికారిని సుజాత ఆమె వెంట ఉన్నారు.

ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

నవతెలంగాణ - తిమ్మాజీపేట

ప్రతి ఒక్కరు విధిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీవో కరుణశ్రీ అన్నారు. తిమ్మాజీపేట మండల పరిధిలోని అప్పాజీపల్లి లో సోమవారం ప్రభుత్వ పాఠశాల గ్రామపంచాయతీ ఆవరణలో, గ్రామంలో వ్యక్తిగతంగా ఏర్పాటు చేసుకున్న ఇంకుడు గుంతలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు సలహాలు చేశారు వర్షాకాలంలో నీరు వృధా కాకుండా ఏర్పాటు చేసుకున్న ఇంకుడు గుంతలలోకి వెళ్లేలా చూడాలన్నారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి సంధ్య ఉన్నారు.

విశ్వబ్రాహ్మణ/ విశ్వకర్మ ఆత్మగౌరవ భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

కోడేరు : మండల కేంద్రంలో శివాలయ ప్రాంగణంలో విశ్వబ్రాహ్మణ సంఘం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశనికి ముఖ్య అతిథులు గా జిల్లా అధ్యక్షులు పాండురంగా చారి హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ జీవనానికి అవసరమైన ఉపకారణాలను చేసి మనిషి పుట్టుక మొదలు చావు వరకు మనిషి ప్రతి అడుగులో తల్లి కడుపు నుండి శిశువును వేరు చేయడానికి బొడ్డును కోయుటకు కత్తెరా నుండి మొదలు ఆడించడానికి ఉయ్యాలా, వండడానికి పరికరాలు, ఇలా విశ్వకర్మ పుట్టుక మొదలు చావు వరకు విశ్వకర్మ సహకారం సమాజ నిర్మాణానికి మూల స్థంభం. అని అన్నారు, విశ్వకర్మ లు అందరు సమాజంలో ఆర్థికంగా చాలా వెనకబడి ఉన్నారు కనుక మనకు ప్రభుత్వం అన్ని విధాలు మనల్ని ఆదుకోవాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేయడానికి మనమంతా కలిసి ఈ నెల 18 తేది రోజు నాగర్కర్నూల్ సాయి గార్డెన్ లో సభను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.విశ్వకర్మ లు అందరూ పాల్గొని సభను విజయవంతం చేయాలనీ కోరారు. ఈ సమావేశనికి జిల్లా కార్యదర్శి రవీందర్, జిల్లా కోశాధికారి శ్రీకాంత్ చారి, శేఖర్ చారి, జగదీశ్వర్ చారి, కోడేర్ మండల అధ్యక్షులు సురేష్ చారి, భాస్కర్ చారి, నరేందర్ చారి, ఓమా చారి, వెంకటయ్య చారి, గంగయ్య చారి, రఘు చారి, బుచ్చయ్య చారి, తదితరులు పాల్గొన్నారు.

"బహుజన తిరుగుబాటు యాత్ర"జయప్రదం చేయండి.

నవ తెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో బహుజన ముక్తి పార్టీ ఆధ్వర్యంలో జూలై 10 నుండి సెప్టెంబర్ 10 వరకు 60 రోజుల పార్లమెంటు స్థాయిలో పల్లె పల్లెన జరుగు "బహుజన తిరుగుబాటు యాత్ర" ప్రారంభించిర కరపత్రాలను విడుదల చేశారు

. ఈ సందర్భంగా బి.ఎం.పి పార్లమెంటు ఇంచార్జ్ గడ్డ విజయ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ,రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పార్లమెంట్లోని 7 నియోజ కవర్గాలు తిరుగుబాటు యాత్ర ద్వారా బహుజనులందరిని సంఘటితం చేస్తూ 60 రోజులు జరిగే యాత్ర అనంతరం సెప్టెంబర్ లక్షమంది బహుజనులతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో బిఎంపి కళాబృందం జిల్లా ఇంచార్జ్ నరిగె నరేందర్,భారత్ ముక్తి మోర్చా జిల్లా ఇంచార్జ్ ఎత్తపు చంద్ర స్వామి,బహుజన్ క్రాంతి జిల్లా ఇంచార్జ్ బండి విజయ్, భారతీయ విద్యార్థి మోర్చా జిల్లా నాయకులు శ్రీను,శేఖర్ రైతులు వెంకటయ్య,రాములు ప్రజా సంఘాల నాయకులు గ్రామస్తులు ,బీఎస్పీ నాయకుల తదితరులు పాల్గొన్నారు.

ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి

నారాయణపేట టౌన్ : పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి కోరారు. సోమవారం ఆల్ ఇండియా అంగన్వాడీల బ్లాక్ డే సందర్భంగా సోమవారం దామరగిద్ద మండల కేంద్రం నుంచి నారాయణపేట జిల్లా కేంద్రంలోని డీడబ్ల్యూఓ కార్యాలయం వరకు నల్ల చీరలతో అంగన్వాడీలు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లపై, ఆయలపై అధికారుల వేధింపులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, చీటికి మాటికి చీదరిస్తూ మెమోలు జారీ చేసి అంగన్వాడీలను అయోమయానికి గురి చేయడం సరైనది కాదని అన్నారు. బడుగు,బలహీన వర్గాలకు సేవలు అందిస్తున్న ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలని, అంగన్వాడీలకు పని భారం తగ్గించాలని, అభద్రతాభావం పెరిగిందని, టీఏడీఏలు ఇవ్వడం లేదని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. పనికి తగ్గ వేతనం చెల్లించాలన్నారు. తెలంగాణ అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జీ. వెంకట్రామారెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీలు చాలీ చాలని వేతనాలతో జీవనం వెల్లదిస్తున్నారని, అధికారులు వారిని వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అంగన్వాడీలకు ప్రభుత్వ సెలవు దినాలు ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కన్వీనర్ బలరాం, అంగన్వాడీ జిల్లా అధ్యక్షులు శశికళ, కార్యదర్శి మంజుల, యూనియన్ నాయకులు పుష్ప, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ



జోగులాంబ గద్వాల : ఐసీడీఎస్‌కు నిధులు పెంచి అంగన్వాడీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యువిటీ చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బీవీ నరసింహ డిమాండ్ చేశారు. సోమవారం అంగన్వాడీల సమ స్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్లు , వేల్పేర్ల సీఐటీయూ సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ వరకు పాత బస్టాండ్ నుంచి ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్ర మానికి మద్దతు తెలిపి ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ఐసీడీఎస్‌కు 40 శాతం నిధులు తగ్గించడం వల్ల ఈ భారం మొత్తం రాష్ట్ర ప్రభుత్వాల మీద పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీలకు ప్రమాద బీమా, ఆరోగ్య బీమా సౌకర్యాలు ,పెన్షన్ , రిటైర్మెంట్ బెనిఫిట్స్ , టీచర్లకు రూ.5 లక్షలు ఆయాలకు రూ.3 లక్షలు చెల్లించాలని ,మినీ టీచర్ల మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్‌గా మార్చి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. బీఎల్ఓ డ్యూటీలు రద్దుచేసి ఎన్ఎస్టీఎస్ యాప్ రద్దు చేయాలని, పని భారం తగ్గించాలన్నారు. టీఏ, డీఏలు గ్యాస్ బిల్లులు , ఇంటి అద్దెలు చెల్లించడంతో పాటు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి జీ. రాజు, అంగన్వాడీ యూని యన్ జిల్లా కార్యదర్శి ఈమెలమ్మ , అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఏ నర్మద , అంగన్వాడి యూనియన్ జిల్లానాయకులు సీతమ్మ , ఈశ్వరి , నర్సమ్మ , జిల్లా అధ్యక్షురాలు మద్దమ్మ , సలోమి , కాంతమ్మ , అరుణ , యాస్మిన్ బేగం , ఫరీదా, జ్యోతి, కేవీపీఎస్ జిల్లా నాయకులు సవ రణ, అంజనేయులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



అలంపూర్ : అలంపూర్ మండల కేంద్రంలో జీపీ కార్మికుల సమ్మె సోమవారం కొనసాగింది. ఈ సందర్భంగా కేంద్రం తీసుకొచ్చిన నాల్గు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ.నరసింహ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రూ.1000 రూపాయలు పెంచుతున్నట్లు ప్రకటించారని, అవి కూడా గ్రామ పంచాయతీ నుండే ఇవ్వాలనడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీపీ కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని, ఈ సమ్మె ద్వారానే రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి తమ హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రమాదంలో మరణించిన కార్మికులకు ప్రమాద బీమా రూ.10 లక్షలు, కార్మికులకు పీఎఫ్, , ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బంగారు రఫీ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీపీ మండల ఉపాధ్యక్షుడు ఎస్ఎచ్ మద్దిలేటి, లాలన్న, చిన్న నరసింహ, అఖిల్, మద్దిలేటి, గిడ్డమ్మ, ఓబులేసు, దాసు, ఎల్లమ్మ, దేవరాజు, రాజ్ కుమార్, బూషన్న, ఏమెలామ్మ, లక్ష్మి దేవి, జ్యోతి, సూగురు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా

ఉండవల్లి : మండలంలోని పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని మండలంలోని ఇల్లు లేని వారు స్థలాలు లేని వారు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. సోమవారం తాహసీల్దార్ వీరభద్రకు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్ మద్దిలేటి. జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకట్రాముడు మహిళలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన ఉపాధి ఉద్యోగులు

గట్టు : పే స్కేల్ ఇవ్వాలని ఉపాధి హామీ ఉద్యోగులు కోరారు. సోమవారం రాష్ట్ర ఉపాధి హామీ ఉద్యోగుల సంఘం ఎమ్మెల్సీ చెల్లా వెంకటరామిరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి పే స్కేలు ఇప్పించాలని కోరారు. గడిచిన 18 సంవత్సరాల నుంచి ప్రభుత్వంలో పని చేయడం జరుగుతుందని, అదేవిధంగా ఉపాధి హామీ ఉద్యోగులతో గ్రామాల అభివృద్ధి, గ్రామాల్లో ప్రజల జీవన విధానంలో మార్పు లను తీసుకొని రావడంలో ఉపాధి ఉద్యోగుల పాత్ర కీలకం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి ఉద్యోగుల రాష్ట్ర జేఏసీ కన్వీనర్ లింగన్న, నాయకులు వెంకట్రామరెడ్డి, విజయ్,ప్రసాద్ ,వెంకటేష్, బాలయ్య తదితర జిల్లాల ఉపాధి హామీ ఉద్యోగులు, ముఖ్య నాయకులు ఎమ్మెల్సీని కలిసి కోరారు. ఇందుకు ఎమ్మెల్సీ స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి మీ న్యాయబద్ధమైనటువంటి కోరికను నెరవేర్చే విధంగా తనవంతు ప్రయత్నం చేస్తానని తెలియజేశారని తెలిపారు.

మాంటిస్సోరి పాఠశాలలో బోనాలు

జోగులాంబ గద్వాల : జిల్లా కేంద్రంలోని మాంటిస్సోరి ట్రెడిషన్స్ హైస్కూల్లో సోమవారం బోనాల పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలలో భాగంగా బోనాల పండుగకు ఒక విశిష్ట ప్రాధాన్యం ఉన్నది.. బోనాల పండుగ సందర్భంగా విద్యార్థులు, విద్యార్థినులు సాంప్రదాయ వేషధారణలో ర్యాలీగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు.. పాఠశాల కరస్పాండెంట్ రవిప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ సుమ బిందు బోనాల పండుగ చరిత్ర, విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

- ఆపరేషన్ ముస్కాన్ బృందం అధికారులు

మల్దకల్ : బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని అధికారులు పేర్కొన్నారు. సోమవారం ఎస్పీ కె.సృజన ఆదేశాల మేరకు జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ బృందం దాడులు నిర్వహిం చి బడి మానేసి బాలకార్మికులుగా పని చేస్తున్నా ముగ్గురు అమ్మాయిలను గుర్తించి సీడబ్ల్యూసీ ఆఫీస్‌లో అప్పగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్దకల్ మండలంలోని ఒక గ్రామంలో ఒకరు , మరో గ్రామంలో ఇద్దరు సీడ్ పత్తి పంట పొలాల్లో పని చేస్తుండగా ఆపరేషన్ ముస్కాన్-09 బృందం ప్రత్యేక నిఘా ఉంచి బాలకార్మికులుగా గుర్తించి అనంతరం పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి పిల్లలకు, పిల్లల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న వారికి జరి మానా విధించడం, కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. బా ల్యం ఎంతో విలువైనదని, పిల్లలను చదివించాలని సూచించారు. పిల్ల ల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచు కొని వారిని బడిలో చేర్పించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాలకా ర్మికులు కనబడితే వెంటనే డయల్ 100 కాల్ చేసి పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు.

భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి : అదనపు కలెక్టర్

నారాయణపేట టౌన్ : గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ భవనాలు నిర్మాణం, హరితహారం కార్యక్రమాలపై జెడ్పీ సీఈఓ, డీఆర్డీఓ, డీపీఓ, ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాల పనులు ఏ మేరకు పూర్తియ్యాయో అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నర్సరీల వారీగా అదనపు కలెక్టర్ అధికారులతో మొక్కల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జెడ్పీ సీఈవో, డీఆర్‌డీ ఓ, డీపీఓ, ఎంపీడీవోలు, ,పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

అధికారులపై ఆగ్రహం ..

నారాయణపేట పట్టణంలో నిర్మించే వైకుంఠధామం పనుల అలసత్వంపై సంబంధిత అధికారులకు మెమో జారీ చేస్తున్నట్లు నారాయణపేట అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. సోమవారం నారాయణపేటలో నిర్మిస్తున్న ధోబి ఘాట్ డంపింగ్ యార్డ్, వైకుంఠధామం, బీసీ కాలనీ పార్కు, ఇంజినీరింగ్ పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. వైకుంఠధామం పనులు పరిశీలించి ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్, ఈ ఈ పీహెచ్ లకు మెమో జారీ చేస్తున్నట్లు తెలిపారు. పనులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
- నర్సింగ్ కళాశాలకు భూమిపూజ ఎమ్మెల్యే

జోగులాంబ గద్వాల : పేదలకు మెరుగైన వైద్యం అందించడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం దౌదర్ పల్లి గ్రామ శివారులో 250 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్న సమీపంలో రూ.27.5 కోట్ల వ్యయంతో గల నర్సింగ్ కళాశాలకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణమోహన్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.500 కోట్ల వ్యయంతో మెడికల్ కాలేజీని త్వరలో ప్రారంభిస్తామన్నారు. గత పాలకుల వైఫల్యంతో ఆరోగ్యపరంగా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. భవిష్యత్‌లో ఆరోగ్యపరంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. 250 పడకల ఆసుపత్రి నిర్మాణం దాదాపుగా సెప్టెంబర్ నాటికీ పూర్తి కానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ సరోజమ్మ, పుర చైర్మన్ బీఎస్ కేశవ్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, గ్రంథాలయ చైర్మన్ జంబురామన్ గౌడ, కౌన్సిలర్లు విష్ణు ప్రియ, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే చిట్టెం

నర్వ : పల్లెల అభివృద్ధే ధ్యేయమని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా నర్వ మండలంలోని ఎల్లంపల్లి, లక్కర్ దొడ్డి, రాజుపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఎంపీపీ జయరాములు, ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో పల్లెల అభివృద్ధి వేగంగా జరుగుతోందని అన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందరికీ అందేలా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది అని అన్నారు. దేశ ప్రగతికి పట్టుగొమ్మలైన పల్లెల వికాసం కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తోందని అన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాముల్ని చేస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పంచాయతీరాజ్ చట్టంతో రాష్ట్రంలో పల్లెల అభివృద్ధి పరుగులు పెడుతోందని అన్నారు. గతంలో గ్రామ పంచాయితీలను నిర్మించుకునేందుకు ఎన్ని సార్లు అడిగినా మంజూరయ్యేవి కావన్నారు.ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వీణావతి శంకర్,



జోగులాంబ గద్వాలలో..

పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మణ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కిరణ్ ప్రకాష్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మండ్ల చిన్నయ్య, ఎంపీడీఓ రమేష్ కుమార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు చిన్న రెడ్డి, చెన్నప్ప, శివన్న, ఉప సర్పంచ్‌లు నాగరాజు, సంజీవ రెడ్డి, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు దండు అయ్యప్ప, ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కోస్గి : కోస్గి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలోని పదో వార్డులో రూ.10 లక్షలతో సీసీ రోడ్లు , మురికి కాలువ, ఐదవ వార్డులో రూ.10 లక్షల రూపాయలతో సీసీరోడ్లు, మురికి కాలువలకు శంకుస్థాపనను చేశారు. మున్సిపాలిటీ కేంద్రంలోని మార్కెట్ యార్డు ఆవరణలో రూ.94 లక్షల తో నూతనంగా చేపట్టిన వ్యాపార సముదాయాలతోపాటు ప్రహరీలను ప్రారంభించారు. గుండుమాల్ మండలంలోని కొమ్మూరు గ్రామంలో రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఐదు లక్షలతో నిర్మించిన గురుమందిర్ షెడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుబంధు, దళిత బంధు, పెట్టుబడి, 24 గంటల విద్యుత్ అందించి తెలంగాణ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా నిలిచిందన్నారు. అంతకుముందు మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెరుగైన వైద్యం అందుతుందా,



నర్వలో..



కోస్గిలో..

సకాలంలో డాక్టర్లు స్పందిస్తున్నారా.. అని రోగులను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవనాన్ని సందర్శించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ శశిధర్, మున్సిపల్ చైర్మన్ మేకల శిరీష రాజేష్, జడ్పిటిసి ప్రకాష్ రెడ్డి, ఎంపీపీ మధుకర్ రావు, వాయిస్ ఎంపీపీ సాయిలు, పిఎసిఎస్ చైర్మన్ భీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ వీరారెడ్డి, వాయిస్ ఛైర్మెన్ ప్రసాద్, కౌన్సిలర్లు మాస్టర్ శ్రీనివాస్, రాష్ట్రం బాలరాజ్, బందప్ప, జనార్ధన్, కో ఆప్షన్ సభ్యులు ఓం ప్రకాష్, అమృతమ్మ, మేకల రాజేష్, వెంకట్ నర్సింహులు, అజీజ్, ప్రశాంత్, మైపాల్ తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

మగనూర్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో మాగనూరు మండల కేంద్రంలో హైస్కూల్ నుంచి ర్యాలీ నిర్వహించి తాహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ ఆంజనేయులు, సీనియర్ నాయకులు భరత్ కుమార్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 ,11, 12 తేదీలలో టోకెన్ సమ్మెలో భాగంగా స్కూళ్లలో వంట బంద్ చేసి కార్మికులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన కార్మికుల మెనూ ఛార్జీలను పెంచాలని , జీవో నెంబర్ 8 ప్రకారం పెరిగిన వేతనానికి ఏరియర్స్ తో కలిపి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోడిగుడ్డుకు అదనపు బడ్జెట్ కేటాయించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా 2022 మార్చిలో ప్రకటించిన మూడువేల గౌరవ వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత , ప్రమాద బీమా , పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత



కల్పించాలని డిమాండ్ చేశారు. రెండు జతల కాటన్ దుస్తుల యూనిఫామ్, గుర్తింపు కార్డులు ,పెండింగ్ బిల్లులు చెల్లించాలని, కనీస వేతనం రూ.18000 చెల్లించాలని, పాఠశాలలో కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన నిర్వహణను అక్షయపాత్రలాంటి స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వరాదు అక్రమ తొలగింపులు అరికట్టడంతో పాటు రాజకీయ వేధింపులు ఆపాలని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ సవరించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాహసీల్దార్ అందజేశారు. ఈ ధర్నాకు మద్దతుగా సీపీఎం కార్యదర్శి గొల్ల నరేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గోవిందు, సాగెన్నోల మారెప్ప, మాగనూరు కృష్ణ మండలాల మధ్యాహ్న భోజన యూనియన్ నాయకులు ప్రమీల, లక్ష్మీ, దేవమ్మ, మైముదా, బాబు, మంగమ్మ, సరస్వతి, ఉమాదేవి, మారెమ్మ, సారా, వరలక్ష్మి, రూప, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యాసంస్థల బంద్

- వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య వేదిక

మక్తల్ : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 12న (బుధవారం) రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది.సోమవారం మక్తల్‌లో ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీడీఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీ. భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్య సంస్థల్లో సమస్యలు పరిష్కరించకుండా విద్యా సంవత్సరం ప్రారంభమైన కనీస సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలను యూనిఫార్మ్, నోట్ బుక్స్ అందించాల్సి ఉన్నప్పటికీ నెల రోజులు గడుస్తున్నా ఆరకొర పుస్తకాలను అందించి చదువులను కొనసాగి ంచుకోమని చెప్తున్నారని పేర్కొన్నారు. అట్లాగే కళాశాలలో విద్యార్థులకు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ ఇప్పటివరకు విడుదల చేయకుండా విద్యార్థులను కళాశాల యజమాన్యాలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ , స్కాలర్షిప్



గత మూడు సంవత్సరాల నుంచి చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురాకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తుండటంతో విద్యార్థుల తల్లిదండ్రులను అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యలను పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 12న రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. విద్యాసంస్థల యాజమాన్యాలు , విద్యార్థులు తల్లిదండ్రులు ఈ బంద్‌కు సహకరించి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్, ఉపాధ్యక్షురాలు సంధ్య , ఎస్ ఎఫ్ ఐ నాయకులు నయ్యుం, సాకేత్, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు అజయ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

మల్దకల్ : మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్లో గత మార్చిలో జరిగిన పదవ తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మల్దకల్ మండల మాజీ టీ ఆర్ఎస్ అధ్యక్షులు శేషం పల్లి నరసింహులు సోమవారం నగదు బహుమతులు అందజేశారు. మండలంలో మొదటి ర్యాంకు ఆది కేశవరెడ్డి 9.2 జెడ్పీ స్కూల్ ఎల్కూర్,రెండో ర్యాంక్ బీ. నందిని 9.0 జెడ్పీ హైస్కూల్ అమరవాయి, జయశాలి 9.0 జెడ్పీ హైస్కూల్ అమరవాయి, ఉరుకుందు 9.0 జెడ్పీ హైస్కూల్ బిజ్వారం, మూడో ర్యాంకు రమేష్, రాజు , 8.8 జెడ్పీ హైస్కూల్ అమరవాయి, టి త్రివేణి 8.8 జడ్పీ హైస్కూల్ మల్దకల్ సాధించిన విద్యార్థులకు బహుమతులు చేతుల మీదుగా అందజేశారు. ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులను శాలువాలతో సత్కరి ంచారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కొండారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇమ్మానుయేల్, రవికిరణ్, జానకమ్మ,సర్పంచ్ యాకోబు, విశ్రాంతి ఎంఈఓ స్వామి, ఉపాధ్యాయులు సుమలత, జాకీర్, క్రాంతికుమార్, భాస్కర్, భరత్, విజయభాస్కర్, నడిగడ్డ ఫోరం అధ్యక్షులు పాల్వాయి లక్ష్మీనారాయణ, పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. బిజ్జవరం గ్రామానికి చెందిన తిరుమలేష్ చక్కటి పాట పాడి ఆకట్టుకున్నారు.దాతను శేషంపల్లి నర్సింహులను ఎంఈఓ కొండారెడ్డి, ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు.



అక్షరాస్యతలో ముందుండాలి

మక్తల్ : నారాయణపేట జిల్లా అక్షరాస్యతలో ముందుండాలని మండల విద్యాధికారి ఎం.వెంకటయ్య ఆకాంక్షించారు. సోమవారం "వెలుగు అభ్యాస మిత్ర" కార్యక్రమాలకు సంబంధించిన వర్క్‌బుక్‌లను మండల విద్యాధికారి ఎం.వెంకటయ్య మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తెలుగు, ఆంగ్లం, గణితం అభ్యాస కృత్యాలలో పట్టు సాధించుటకు నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రాయోజిత అభ్యసన సంసిద్ధత కార్యక్రమం 2023 -24 విద్యా సంవత్సరానికి 45 రోజుల ప్రత్యేక కార్యక్రమం "వెలుగు అభ్యాస మిత్ర"ను ప్రారంభించారన్నారు.

రాష్ట్రం లోనే నారాయణపేట జిల్లా అక్షరాస్య తలో ముందుండాలి అనే ఆకాంక్షతో, మారుమూల గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, గణితం విషయాలపై మంచి పట్టు సాధించాలనే తలంపుతో కలెక్టర్ 45 రోజుల ప్రత్యేక వెలుగు అభ్యాస మిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. కలెక్టర్ ఆలోచన, ఆశయాలకు అనుగుణంగా ఉపాధ్యాయు లందరూ ఈ 45 రోజులు ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. అత్యవసరం అయితే తప్ప సెలవులు వాడుకో వద్దని, సమయపాలన పాటించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠ శాలల ప్రధానో పాధ్యాయులు ఎం.శ్రీనివాస్ రెడ్డి, కుమార్ విభీషణ్‌లతోపాటు ఎమ్మార్సీ సిబ్బంది అల్తాఫ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఫిర్యాదు చేయండి : ఎస్పీ



జోగులాంబ గద్వాల : ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నిర్భయంగా ఫిర్యాదు చేయాలని ఎస్పీ కె.సృజన తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో12 మంది బాధితుల నుంచి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫిర్యాదులను పరిశీలించి, పరిశీలి ంచాలని సంబంధిత పోలీ సు అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలోని సమస్యలను పరిష్కరిం చడానికి పోలీసు శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఆపదలో ఉంటే స్థానిక పోలీసులకు, డయల్ - 100 కు ఫోన్ చేస్తే చట్ట పరంగా తగు చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఎస్పీ పేర్కొన్నారు.

గ్రంథాలయాల ప్రాముఖ్యతపై అవగాహన

ఊట్కూర్ : రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సోమవారం మండ లంలోని నిడుగుర్తి గ్రామంలోని ఎంపీ ఎంపీయూఎస్ పాఠశాలలో స్థానిక రిటైర్డ్ ఉపాధ్యాయులు అనంత్‌రెడ్డి గ్రంథాలయాల ప్రాముఖ్యత, ఉపయోగాలపై విద్యార్థులకు అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకం జీవితంలో ఒక భాగం కావాలన్నారు.ఎందరో మహోన్నతులు, నాయకుల జీవిత చరిత్రలు భావితరలకు మార్గదర్శనం చేసుకొనుటకు పుస్తకాలు ఎంతగానో దోహద పడతాయన్నారు. పుస్తకాలను మించిన గొప్ప మిత్రుడు ఎవరూ ఉండరని, అది మనిషిని మహర్షిగా మారుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, ఆంజనేయులు పాల్గొన్నారు.

రేపటి ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

జోగులాంబ గద్వాల : అల్లంపూర్ చౌరస్తాలో బుధవారం నిర్వహించ తలపెట్టిన గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని గౌడ్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు పచ్చర్ల శ్రీధర్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు జరిగే ఆత్మీ య సమ్మేళనానికి తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు వీ. శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌడ్ కులస్తులు, జిల్లా గౌడ్ సంఘం నాయకులు, గీతాపారిశ్రామిక సహకార సంఘం సభ్యులు, టీ ఎఫ్ టీ సభ్యులు స్వచ్ఛందంగా పెద్దఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రథయాత్రకు తరలిరండి

- సీపీఎస్ యూనియన్ అధ్యక్షులు నాగరాజు



జోగులాంబ గద్వాల : పాత పెన్షన్ పునరుద్ధ రించడానికి సీపీఎస్ యూని యన్ ఆధ్వర్యంలో చేపట్టబోయే పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రకు పెద్ద ఎత్తున తరలి రావాలని సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు నాగరాజు, గౌరవ అధ్యక్షులు బుచ్చన్న పిలుపునిచ్చారు. సీపీఎస్ ఉద్యోగులకు సామాజిక భద్రతకు చేపట్టే ఈ యాత్రలో భాగంగా సోమవారం గద్వాల్ జిల్లా కేంద్రం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్‌లో ఏంఈవో సురేష్,కాంప్లెక్స్ హెడ్మాస్టర్ విష్ణుచే రథయాత్ర పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, నాగరాజు, సమర సింహ రెడ్డి , మురళీధర్ రెడ్డి, మహిమూద్, చాంద్ పాషా, నవీన ,గోపన్న గౌడ్, రామాంజనేయులు పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- టీపీసీసీ సభ్యులు వార్ల విజయకుమార్

కోస్గి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అరాచకాలకు అడ్డుపెట్టే సమయం ఆసన్నమైందని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని టీపీసీసీ సభ్యులు వార్ల విజయకుమార్,మండల అధ్యక్షులు రఘువర్ధన్‌రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు బెజ్జు రాములు అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలోని 7వ వార్డు బీసీ కాలనీ, బిజ్జారపు బావుల కాలనీలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి రావడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంగారపు రమేష్, మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షులు తుడుం శ్రీనివాస్, మండల యువజన అధ్యక్షులు గిరి ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ యువజన అధ్యక్షులు టెంటు నరసింహ, నాగులపల్లి నరేందర్, కౌన్సిలర్లు గోవర్ధన్ రెడ్డి, భాను నాయక్, ఇద్రీస్, సలీం, ఫెరోజ్, విద్యాసాగర్, బాల్రాజ్, నాగులపల్లి శ్రీనివాస్, ఆసిఫ్, ఇంతియాజ్, రాము పాల్గొన్నారు.